క్లుప్తంగా

నేడు విద్యుత్ కోతలు

జనగామ: మండలంలోని వడ్లకొండ 220 కేవీలో మరమ్మతు కారణంగా నేడు(మంగళవారం) మరిగడి, అంకుషాపూర్, బొమ్మకూరు ఫీడర్ల పరిధిలో ఉన్న సబ్ స్టేషన్లలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డీఈఈ లక్ష్మీనారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

ఉచిత వైద్యశిబిరం



తరిగొప్పుల: రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేయగా సర్పంచ్ దామెర ప్రభుదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా 50 రకాల వైద్య పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది క్యాంపు డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ సుమన్, భాను, జహంగీర్, వెంకన్న, సౌమ్య, కల్పన, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

'డ్రైవింగ్ లైసెన్స్'ను సద్వినియోగం చేసుకోవాలి



తరిగొప్పుల: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తలపెట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కో ఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి పిలుపు మేరకు డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన దరఖాస్తులను సోమవారం స్వీకరించారు. సర్పంచ్ దామెర ప్రభుదాస్, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, అర్జుల మదుసూధన్‌రెడ్డి, జొన్నగోని కిష్టయ్య, అంకం రాజారాం, చెన్నూరి సంజీవ, ఏడెల్లి శ్రీనివాస్, వంగ బీమయ్య, రమేష్, మహిపాల్, పోషయ్య, యాదగిరి పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతు



సాక్షి ఎఫెక్ట్..

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్‌కు జంటపట్టణమైన శివునిపల్లిలో అంబేడ్కర్ సర్కిల్ వద్ద బీటీ రోడ్డు గుంతలమయమై అధ్వానం కావడంతో వాహనదారులు పడుతున్న అవస్థలపై 'అధ్వానంగా రోడ్డు' శీర్షికన సాక్షి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. అంబేడ్కర్ సర్కిల్ వద్ద బీటీ రోడ్డుపై గుంతలు పడిన చోట మొరం పోసి పొక్లెయిన్‌తో చదును చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. కాగా, సోమవారం జరిగిన మండల సభలో ఈ రోడ్డు సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సాక్షి పత్రికలో కథనం వచ్చిందని సంబంధిత ఏఈ దృష్టికి ఎంపీటీసీ గుర్రం రాజు తీసుకెళ్లారు. ఏది ఏమైనా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిధుల దుర్వినియోగంపై సభ బహిష్కరణ



జఫర్‌గఢ్: జీపీకి సంబంధించిన నిధుల దుర్వినియోగంపై గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశాన్ని బహిష్కరించిన ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వార్డు సభ్యులు కాట సుధాకర్, సంగా శివరాజు, కుక్కల ఎల్లయ్య, ఎండి అయిషాబేగం, కొంరమ్మ, కుక్కల సారంగం విలేకరులతో మాట్లాడారు. జీపీకి సంబంధించిన నీళ్ల ట్యాంకర్ బిల్లుల చెల్లింపు విషయంలో సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. దీనికి సంబంధించిన బిల్లును గతంలో రూ.4 లక్షలకు పైగా ఎంబీ రికార్డు చేసుకొని బిల్లు డ్రా చేయడం జరిగిందన్నారు. ఇదే బిల్లును మళ్లీ తిరిగి రూ.లక్ష 79 వేల బిల్లును ఎంబీ ద్వారా డ్రా చేశారని తెలిపారు. ఈ విషయంపై జనరల్ బాడీ సమావేశంలో సర్పంచ్‌ను, ఉప సర్పంచ్‌ను నిలదీయగా సమాధానం చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బచ్చన్నపేట: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



రఘునాథపల్లి: మాట్లాడుతున్న జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

జనగామ రూరల్/చిల్పూరు/రఘునాథపల్లి/కొడకండ్ల/తరిగొప్పుల/బచ్చన్నపేట/దేవరుప్పుల/జఫర్‌గఢ్: న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సోమవారం సమ్మె 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు తదితరులు ఉన్నారు. కాగా, తాము సమ్మె చేస్తుంటే గ్రామాల్లో సర్పంచ్‌లు ప్రత్యామ్నాయంగా రోజు వారి కూలీలను నియమించుకోవద్దంటూ చిల్పూరు మండలంలోని రాజవరంలో జీపీ సిబ్బంది సర్పంచ్ మారేపల్లి తిరుమల ఇంటి ఎదుట నిరసన చేపట్టారు.



జనగామ రూరల్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



చిల్పూరు: సర్పంచ్ ఇంటి ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు



తరిగొప్పులలో..



జఫర్‌గఢ్‌లో..



దేవరుప్పులలో..



కొడకండ్లలో..

ప్రొటోకాల్ పాటించని సీడీపీఓపై చర్య తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజాప్రతినిధుల విషయంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ ఏ మాత్రం ప్రొటోకాల్ పాటించడం లేదని, ఆమెను ఘన్‌పూర్ నుంచి బదిలీ చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. ఘన్‌పూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖగట్టయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమర్పించారు. ఐసీడీఎస్ శాఖ నివేదికను సూపర్‌వైజర్ చెబుతుండగా సీడీపీఓ ఎందుకు రాలేదని సభ్యులు ప్రశ్నించారు. ఈ క్రమంలో రంగరాయగూడెం సర్పంచ్ మోదంపల్లి అనూష, కోఆప్షన్ సభ్యుడు మహిపాషా మాట్లాడారు. సీడీపీఓ ఎప్పుడూ ప్రొటోకాల్ పాటించదని, ఇటీవల రంగరాయగూడెం గ్రామంలో జరిగిన అంగన్‌వాడీ భవన ప్రారంభోత్సవ సమావేశంలో సర్పంచ్‌కు కుర్చీ వేయలేదన్నారు. అదేవిధంగా శిలాఫలకంపై జెడ్పీటీసీ, ఎంపీపీ పేర్లు లేవని తెలిపారు. దాంతో సభ్యులందరూ ఆగ్రహం వ్యక్తం చేయగా సీడీపీఓను బదిలీ చేయాలని తీర్మానం చేసి కలెక్టర్‌కు పంపుతున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ నివేదికను చదువుతుండగా మండలంలోని శివునిపల్లి 13 బీలో ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతుందని, తక్షణమే చర్యలు తీసుకోవాలని శివునిపల్లి ఎంపీటీసీ గుర్రం రాజు డిమాండ్ చేశారు. సమావేశంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ మారపాక రవి వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఈఓపీఆర్డీ సుధీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

నష్టపరిహారం ఇప్పించాలని వినతి

జఫర్‌గఢ్: ముంపునకు గురైన తమ భూములకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తమ్మడపల్లి (జి)కి చెందిన దళిత రైతులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ మన్సూరికి సోమవారం వినతిపత్రం అందజేశారు. పడిశాల అయిలయ్య, సోమయ్య, గాదే దూడయ్య, యాదగిరి, గాదే ఆశోక్, అభిలాష్, ఎల్లయ్య, మారపల్లి రవి, గాదే సోమయ్య, ఇల్లందుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ వినతిపత్రం అందజేస్తున్న దళిత రైతులు

దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలి

జనగామ రూరల్: దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన హామీని అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) జిల్లా కార్యదర్శి పైస రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఏఓ మన్సూరికి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఆదిసాయన్న, మంగళంపల్లి జనార్దన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉషాదయాకర్‌రావు

పాలకుర్తి: మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తున్నారని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ముత్తారంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అర్హులందరికి కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సర్పంచ్ కల్వల భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఒంటెల మాధవి, చింతకింది ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముత్తారంలోని బీఆర్ఎస్ నాయకుడు రాంపెల్లి వెంకన్న తల్లి రాంపల్లి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఉషాదయాకర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఆస్పత్రి వివాదంపై విచారణ కమిటీ

జనగామ రూరల్: జిల్లా జనరల్ ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం ఓ డాక్టర్, పేషంట్ బంధువులకు మధ్య చోటుచేసుకున్న వివాదంపై విచారణ కమిటీ వేశారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లికి చెందిన రేణుక కుక్కల దాడిలో గాయపడి ఆస్పత్రికి రాగా చికిత్స అందించే విషయంలో డాక్టర్ స్వరూప్‌కు బంధువులతో గొడవ జరిగింది. ఈ విషయంలో డాక్టర్ దురుసుగా ప్రవర్తించాడని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు అయనను సస్పెండ్ చేస్తున్నట్లు అస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు తెలిపిన విషయం తెలిసిందే. సదరు డాక్టర్ సైతం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇందులో తప్పు ఎవరిదనే విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ కమిటీని నియమించారు. సర్జన్, ఆర్థో, మెడికల్ విభాగాల హెచ్ఓడీల ఆధ్వర్యంలో విచారణ జరుగుతుంది. ఉన్నతాధికారులకు మంగళవారం రిపోర్ట్ అందజేయనున్నట్లు తెలిసింది.

సంక్షిప్త సమాచారం

ఆశ్రమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: మండలంలోని పసరమడ్ల గ్రామ పరిధిలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తేజావత్ గణేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతి పత్రం అందజేశారు.

మొక్కలతో మానవ మనుగడ

బచ్చన్నపేట: మొక్కలను రక్షిస్తేనే అవి మానవ మనుగడకు దోహదపడుతాయని కేసిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్ అన్నారు. సోమవారం గ్రామంలో ఈజీఎస్ కూలీలతో మొక్కలకు సపోర్టు కర్రలను నాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున అన్ని గ్రామాల్లో మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

లింగాలఘణపురం: రాజంపేట మండలంలో గంగాధర మల్లేశం అనే పంచాయతీ కార్మికుడు విద్యుదాఘాతంతో మృతి చెందగా సోమవారం మండలంలో 5రోజు సమ్మెలో ఉన్న జీపీ కార్మికులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని పిలుపు ఇవ్వడం జరిగిందని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు తిప్పారపు యాకుబ్ తెలిపారు.

పాఠశాలకు ప్రింటర్, మైక్ సెట్ అందజేత

జనగామ రూరల్: మండలంలోని పసరమడ్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన గిరి సులోచన జ్ఞాపకార్థం రూ.35 వేల విలువైన లేజర్ ప్రింటర్, మైక్ సెట్‌ను సోమవారం భర్త సిద్దయ్య అందజేశారు. ఈ సందర్భంగా సిద్దయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రాజు, హెచ్ఎం దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన చింతల వెంకటయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా సోమవారం ఎమ్మెల్యే రాజయ్య గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆవు మృతి

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడేనికి చెందిన సంగి రాజయ్యకు చెందిన పాడి ఆవు సోమవారం మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగా రాజయ్య ఉదయం ఆవు పాలు విజయ డెయిరీలో పోసి మేతకు తీసుకు వెళ్లాడు. ఆవు మేత మేస్తూ ఒక్కసారిగా కుప్పకూలింది. వెళ్లి చూడగా మృతి చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆవు విలువ రూ.80 వేలు ఉంటుందని తెలిపారు. పశువులకు డెయిరీ అధికారులు ఇన్సూరెన్స్ చేస్తే రైతుకు న్యాయం జరిగేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులకు ఇన్సూరెన్స్ చేయాలని సీపీఎం నాయకుడు సాదం రమేష్ కోరారు.

పీఏసీఎస్ సమావేశం రసాభాస



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న డైరెక్టర్లు

రఘునాథపల్లి: కంచనపల్లి వ్యవసాయ పరపతి సంఘం మహాజన సమావేశం రసాభాసగా మారింది. మండల కేంద్రంలోని కంచనపల్లి పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో సోమవారం చైర్మన్ చీమలపాటి రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే డైరెక్టర్లు జయరాములు లేచి గతంలో జరిగిన కోటిన్నర లక్షల అవినీతి, ధాన్యం కొనుగోలు బిల్లులు తదితర లెక్కలు చూపించే వరకు సమావేశం నిర్వహించవద్దంటూ వాగ్వావాదానికి దిగాడు. పాలక వర్గానికి, సంఘంలో సభ్యులైన రైతాంగానికి సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా సభను నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటో తెలుపాలని డిమాండ్ చేశాడు. దీంతో సభ్యులు మూకుమ్మడిగా వేదిక మీదకు దూసుక పోతుండడంతో అక్కడే ఉండి గమనిస్తున్న ఎస్సై రఘుపతి సిబ్బందితో వెళ్లి సామరస్యంగా సమావేశాన్ని నిర్వహించుకోవాలే తప్ప గొడవలకు దిగవద్దని వారించారు. దీంతో కాసేపు పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జరిగిన అవినీతిని నిగ్గు తేల్చేవరకు తాము సభను బహిష్కరిస్తున్నట్లు తెలుపడంతో చైర్మన్ వేదిక నుంచి వెళ్లి పోయాడు. దీంతో శాంతించారు. వైస్ చైర్మన్ మూడు ధర్మ, పర్యవేక్షణ అధికారి వేణుగోపాల్, సీఈఓ వంగ శ్రీనివాస్, డైరెక్టర్లు రాంమూర్తి, రవీందర్, సోమాజి, మనోహర్, ఈశ్వరయ్య, దశరథం, పురుషోత్తం, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

మాతాశిశు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కొడకండ్ల: మాతాశిశు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కృషి చేస్తుందని ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని 1,2,3,6,7 అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని సేవలను వినియోగించుకొవాలని, మాతాశిశు సంక్షేమానికి అంగన్‌వాడీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. పీఎస్ హెచ్ఎం విజయనిర్మల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ, పసునూరి శ్రీదేవి, అరవింద, అంగన్‌వాడీ టీచర్లు మైమూదా, సరిత, ఉప్పలక్ష్మీ, మంజుల, మాధవి పాల్గొన్నారు.



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీటీసీ విజయలక్ష్మి

ఆర్థికసాయం



జనగామ రూరల్: మండలంలోని చీటకోటూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారబోయిన రాజు మృతి చెందాడు. కాగా, సోమవారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించి రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. కరుణాకర్‌రెడ్డి, సిద్ధారెడ్డి, నర్సిరెడ్డి, శివరాజ్, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లూయిస్ డాగురేకు నివాళి



నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

జనగామ రూరల్: కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే వర్ధంతిని జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఫొటోగ్రాఫర్ల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. చింతకింది వేణుమాధవ్, ప్రకాష్, లింగమూర్తి, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, భాస్కర్, కృష్ణ మోహన్, ఓంకార్, సతీష్, మహేందర్, శ్యామ్, లక్ష్మణ్, శ్రవన్, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ ప్రయోజనాలు



సర్వే చేస్తున్న సుహాసిని

తరిగొప్పుల: బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ఆనందం నింపాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షిస్తున్నారని, ప్రభుత్వ ప్రయోజనాలు అర్హులైన వారికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ప్రత్యేక అధికారి సుహాసిని అన్నారు. మండలకేంద్రంలో జీఓ 59లో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రవీందర్, వెంకట్‌రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏనగుట్టల ఏరియాలో ఇసుక అక్రమ నిల్వలు

- పట్టించుకోని పర్యవేక్షణ అధికారులు

దేవరుప్పుల: మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతున్న ఇసుక దందాను నిలువరించడంలో పర్యవేక్షణ అధికారుల లోపంతో ఏనగుట్టల ఏరియాలో అక్రమ ఇసుక నిల్వలు జోరందుకున్నాయి. మండల కేంద్రంలోని దాదాసాహెబ్‌కాలనీ వాసులు కొడకండ్ల మండల పరిధి బోడోనుకుంట ఏరియాలో కుప్పలు పోస్తూ అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నది విదితమే. ఈ క్రమంలోనే కొత్తగా దేవరుప్పుల-గొల్లపల్లి వాగు పరివాహక ప్రాంతాల్లో రాత్రివేళల్లో ఇసుకను తోడుతూ ఏనగుట్టల ఏరియాలో కుప్పల పోసి నిల్వ చేస్తున్నారు. మరుసటి రోజు రాత్రివేళల్లో పాలకుర్తి, కొడకండ్ల తిర్మలగిరి మండలాలలకు అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారు. స్థానిక అవసరాలకు తట్టెడు ఇసుక కావాలన్నా సామాన్యులు అధికార యంత్రాంగం అనుమతుల కోసం ప్రదక్షిణలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇలాంటి అక్రమ ఇసుక దందా నిలువరించడంలో వైఫల్యం పొందుతున్నారనే విమర్శలు సర్వత్రావినిపిస్తున్నాయి.



ఇసుక నిల్వలు

స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలి

జనగామ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను రెగ్యులరైజ్ చేసి సమస్యలు పరిష్కరించాలని స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట స్వీపర్లు చేపట్టిన దీక్ష సోమవారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో స్వీపర్లు అవస్థ పడుతున్నారని, టైమ్ స్కేల్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.27 వేలు, 61 ఏళ్ల పూర్తి చేసి వారికి పెన్షన్ ఇవ్వాలని, రిటైర్‌మెంట్ సమయంలో రూ.15 లక్షలు అందించాలన్నారు. అయోధ్య, మల్లేషం, లాలు, రాములు, భాస్కర్, యాదయ్య, పర్షరాములు ఉన్నారు.



దీక్ష చేస్తున్న స్వీపర్లు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం 1987–88 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్, స్టేషనరీ అందజేశారు. దీంతో పాటు 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటీ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, హరికిషన్, నరసింహులు, సుధాకర్, శ్రీనివాస్, యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రమాదేవి, వాణి, కిరణ్, రాజమౌళి, లావణ్యకుమారి, నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులతో బ్యాగులు అందుకున్న విద్యార్థులు